ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXVI/65/2025

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 15.08.2025 (శుక్రవారం) నుండి 19.08.2025 (మంగళవారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

**గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ, అతి భారీ నుండి అత్యంత భారీ వర్షాలు మరియు అనేక చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 26 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుండి 25 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.**

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అనేక చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 24 నుండి 32 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుండి 25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

**హెచ్చరిక:**

**మొదటి రోజు:** భారీ నుండి అతి భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జనగాం, కామారెడ్డి, ఖమ్మం, కొమరంభీం ఆసిఫాబాద్, మెదక్, మేడ్చల్ మల్కాజ్ గిరి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కురిసే అవకాశం ఉంది.

**రెండవ రోజు:** భారీ నుంచి అతి భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కొమరంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, జనగాం, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కురిసే అవకాశం ఉంది.

**ముడవ రోజు:** భారీ నుంచి అతి భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని హన్మకొండ, జగిత్యాల, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కురిసే అవకాశం ఉంది.

నాల్గవ రోజు: **భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.**

**ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కురిసే అవకాశం ఉంది.**

ఐదోవ రోజు: **భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.**

**ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కురిసే అవకాశం ఉంది.**

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని వీలైనంత వరకు త్వరగా పొలం నుండి తీసివేయాలి.
- రాబోవు ఐదు రోజులలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు అనేక చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాలలో మురుగు కాలువలు ఏర్పాటు చేసుకోవాలి.
- ఆరుతడి పంటలలో ఆఖరి అంతర కృషి తరువాత ప్రతీ 2 మీటర్లకు ఒక గొడ్డు చాలు వేసుకోవాలి.
- నీటి ముంపుకు గురైన వర్షాధార పంటలలో వీలైనంత త్వరగా అంతర కృషి చేసుకోవాలి.
- ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను. అధే విధంగా రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- పస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని రైతులు పచ్చిరొట్టే పంటలను భూమిలో కలియదున్ని దమ్ము చేసుకోవాడం ప్రారంభించుకోవాలి.

**వరి**

- ప్రస్తుతం వరి పంట నారుమాడి నుండి దుబ్బుచేసే దశలో ఉన్నది.
- నీటి ముంపుకు గురి అయిన నారు మడులు మరియు వరి పొలాల నుండి మురుగు నీటిని వెంటనే తీసివేయాలి
- వర్షాలు తగ్గిన తరువాత, ఇప్పటివరకు నారు వేసుకొని రైతాంగం ఇప్పుడు కురిసిన వర్షాలను సద్వినియోగము చేసుకొని పొలాలను దమ్ము చేసి వరి పంటను నేరుగా విత్తే పద్ధతిలో సిఫార్సు చేసిన నేరు మరియు కలుపు యాజమాన్య పద్ధతులు ఉపయోగించుకొని స్వల్పకాలిక (120-125 రోజుల) వరి రకాలను విత్తుకోవటానికి అనుకూలం.
- నీటి ముంపుకు గురైన వరి పొలాలలో సల్ఫైడ్ దుష్ప్రభావం ఆశించుటకు అనుకూలం. ఈ దుష్ప్రభావం గమనించిన వరి పంటలో మొక్క వేర్లకు తగినంత గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసివేయాలి. అదేవిధంగా పొలాన్ని సన్న నెర్రెలు వచ్చే వరకూ ఆరగట్టి మళ్లీ నీరివ్వాలి.

- నాటు పెట్టిన తర్వాత ప్రతి 2మీటర్లకు కాలిబాటను తీయటం వలన గాలి వెలుతురూ బాగా ప్రసరించడంతో బాటు సుడిదోమ ఉధృతిని నివారించవచ్చు. అదేవిధంగా రైతులు ఎరువులు మరియు పురుగు మందులు పంటకు అందించడానికి సులువుగా ఉంటుంది.
- నీరు ఆలస్యంగా వచ్చి దీర్ఘకాలిక వరి రకాల నారు నాటు పెట్టుకోవడం ఆలస్యమైన ప్రాంతాలలో, 50రోజుల వయస్సు ఉన్న నారు ఆకు చివరలను త్రుంచి వేసి కుదురుకు 5 నుండి 6 మొక్కల చొప్పున, చదరపు మీటరుకు 66మొక్కలు ఉండే విధంగా 15x10 దూరంలో నాటువేయాలి.
- కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు ఆశించకుండా వరి పొలంగట్లను కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలి.

**ప్రత్తి**

- ప్రస్తుతం పంట మొలక దశ నుండి కాయ అభివృద్ధి దశలో ఉన్నది.
- పొలం నుండి మురుగు నీటిని త్వరగా తీసివేసి వీలైనంత త్వరగా అంతర కృషి చేసుకోవాలి.
- ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన ప్రత్తిలో వడలు తెగులు ఆశించుటకు అనుకూలం. వర్షాలు ఆగిన తరువాత వడలు తెగులు సోకిన మొక్కల మొదళ్ళు తడిచేల 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి. అలాగే పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన మల్టీ కె (13:0:45) లేదా 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పోషకాలను పంటపై పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- ప్రస్తుతం పంట మొలక దశ నుండి కంకి ఏర్పడే దశలో ఉన్నది.
- మొక్కజొన్న శాకీయ దశలో ఎక్కువ నీటిని తట్టుకోలేదు కాబట్టి పొలం నుండి నీటిని వెంటనే తీసివేయాలి లేనట్లయితే మొక్కలు పసుపు వర్ణంలోకి మారుతాయి.
- అధిక వర్షాల వలన నేలలో భాస్వరం లోపం ఏర్పడి మొక్కలన్ని ఊదారంగులోకి మారే అవకాశం ఉంటుంది. కావున వర్షాలు నిలిచిన తర్వాత 5 గ్రా. 19-19-19 లేదా 20 గ్రా డిఎపి మందును లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలి.

**కంది**

- ప్రస్తుతం పంట మొలక దశ నుండి కొమ్మలు ఏర్పడే దశలో ఉన్నది.
- నీటి ముంపుకు గురైన పంటలో పైటాప్తోర ఎండుతెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో, నివారణకు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్టు మొక్క మొదళ్ళ చుట్టూ పోయాలి.

**సోయాచిక్కుడు**

- ప్రస్తుతం పంట శాకీయ దశ నుండి పూత మరియు పింద అభివృద్ధి దశలో ఉన్నది
- అధిక వర్షాల వలన పంటలో వేరుకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో, వర్షాలు నిలిచిన తరువాత 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మొక్క మోదళ్ళ చుట్టూ పోయాలి.

**కూరగాయలు**

- అధిక వర్షాల వలన టమాట, వంగ, మిరప మరియు బంతి పంటల నారుమడులలో నారు కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మొక్క మొదళ్ళ చుట్టూ పోయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో చిటుకు మరియు PPR
  - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి